# సోమరి సీతయ్య

డి. మంజులత

రామాపురమనే ఊళ్లో సీతయ్య అనే వ్యక్తి ఉన్నాడు. పాతికేళ్లు వచ్చినా పనీ పాటా చేయకుండా గాలిగా తిరుగుతూ వాళ్ళ దగ్గరా, వీళ్ళదగ్గరా అప్పులు జేసుకుని కాలంగడుపుతున్నాడు! అతని నోటినుంచి ఒక్క మంచిమాట వెలువడదు; తన చేతులతో ఒక్క కాసీ మరొకడికి ఇచ్చేదిలేదు; అప్పుగా తీసుకోవడంమాత్రం బాగా తెలుసు; అయితే తీసుకున్న అప్పు తిరిగి తీర్చడం అతనికి అలవాటు లేదు! పైగా బాకీవిషయం అడిగితే కొట్టవచ్చేవాడు! కాస్త శ్రమపడడం అతనికిష్టంలేదు! మైలు దూరంలో వున్న ప్రక్క వూరుకూడా నడిచి వెళ్లలేనంతటి బద్ధకస్తుడు! అల్లరిచిల్లరిగాతిరగటం, అప్పులు చేయటం సరదాగా కాలం గడపటం—అతని నిత్యకృత్యాలు. పైగా మనుషుల్ని బెదిరించడం మహా బాగా తెలుసు!

ఒక రోజున సీతయ్య ఆ వూళ్లో వున్న రామయ్య అనే షావుకారు దగ్గరికెళ్లి పాతికరూపాయలు అప్పు అడిగాడు! ఆ రామయ్య అప్పటికే అతనికి వంద రూపాయలకు పైగా బాకీ ఇచ్చాడు! అది తీర్చలేదు! పైగా మళ్ళీ అప్పుకొచ్చాడు! అతని సంగతి రామయ్యకు బాగా తెలుసు! ఏదో ఒకరకంగా వీడికి బుద్ధి చెప్పకపోతే లాభంలేదని వూహించి ఏదో సంభాషణ కుపక్రమించాడు: 'ఏమోయ్! ఒక వందరూపాయలకు నీ నాలుక ఎవరయినా ఇమ్మంటే ఇవ్వగలవా?' అన్నాడు!

'నాలుక వంద రూపాయిలకా? నాలుకపోతే ఏముంది? అబ్బే అలా ఎప్పటికీ చేయను!' అని అన్నాడు!

'పోని నీ చేతులు రెంటిని ఎవరయినా వంద రూపాయలకు తీసుకుంటామంటే ఒప్పుకోగలవా?' అని మళ్ళీ అడిగాడు.

'అబ్బే, అదెలా సాధ్యమవుతుంది? చేతులు పోతే ఇక నా బతుకేముంది?' అని సీతయ్య సమాధానం చెప్పాడు.

'అయితే చూడు: ఎవరయినా నీకు మూడువందలిచ్చి మోకాళ్ళ వరకు నరికి ఇవ్వమంటే నీవు ఒప్పుకుంటావా?'

దీనికి కూడా 'అబ్బే! అలా ఎందుకు ఒప్పుకుంటాను?' అని సమాధానం చెప్పాడు!


ఏం, తలనొప్పి
కొనుటకు వెడుతున్నారా?



సారిడన్
నొప్పిని పోగొట్టును
ఒక బిళ్ల 2 అణాలు



సిద్ధముగా ఉన్నది
టామ్‌సాయర్ ప్రపంచయాత్ర
అనువాదం:
నండూరి రామమోహనరావు
వెల రు 2-0-0
తపాలాఖర్చు ప్రత్యేకము
ఆంధ్రగ్రంథమాల - మద్రాసు 1.

# ★ సుజాత ★

(46-వ పేజీ తరువాయి)

గాదు - "ఎంతో ఖరీదైన నా గుడ్డలు పాడైపోయినవి. వీటిని సాయంత్రానికల్లా క్రొత్తవిగా చేసి యివ్వాలి - లేకపోతే నీతల మెడ మీద వుండదు," అన్నా డ్రారాజు గారు.

వెంటనే సోమయ్య సుజాత దగ్గరకు పరుగెత్తాడు. సంగతంతా విన్నతరువాత ఆమె రాజుగారి దుస్తుల్ని పరిశీలించింది. వాటిమీాద రకరకాల పక్షుల బొమ్మ లున్నవి. వెంటనే కాసినికాగితాలు తీసుకొని వచ్చి సోమయ్యను పక్షులుగా కత్తిరించ మన్నది. ఒక్కనిమిషంలో కాగితపు పక్షులు పక్షులుగా మారి పోయినవి. సుజాత ఒక పక్షిని తీసుకొని ముద్దుపెట్టుకొని "మీారందరూ ఆకాశానికి ఎగిరి, మాకు కావలసిన యీకలు రాల్చండి," అన్నది. పక్షులన్నీ పైకి ఎగిరిపోయినవి. ఒక్కక్షణంలో సోమయ్య యింటి చుట్టూ రకరకాల పక్షుల ఈకలు కుప్పలుకుప్పలుగా రాలి వున్నాయి. ఆ యీకలతో సుజాత చక్కని దుస్తులు తయారుచేసి సోమయ్యకు యిచ్చింది. సోమయ్య వెంటనే రాజుగారిదగ్గరకు పరుగెత్తుకు పోయాడు. ఆ దుస్తులు చూడగానే రాజుగారు ఆశ్చర్యపడి "ఈ దుస్తులను ఎట్లా తయారుచేస్తారో చూస్తే గాని నమ్మ"నన్నాడు. సుజాతకి కబురు వెళ్ళింది. రాజుగారి సభ లోకి వచ్చీ రాగానే రాజుగారిని చూచి 'ఎందుకు పిలిపించా'వన్నది. ప్రక్కకు చూచింది. పాపం సోమయ్యను రాజభటులు అరదండాలు వేసి స్తంభానికి కట్టివుంచారు. సుజాత కోపంపట్టలేక "ఓ రాజా! ఇతరులు కష్టపడి సంపాదిస్తే భోగభాగ్యాలు అనుభవించావు. నీవుకూడ కష్టపడి పనిచేసి నీ తిండి నీవు సంపాదించుకొంటే బీదవాళ్ళ కష్టాలు తెలుసుకోగలుగుతావు" రాజుగారు హుంకరించారు. సుజాత వెనుక వైపు చూచి తల వూపింది. ఒక సన్నటి నీటి ప్రవాహం లోపలికి వచ్చింది. ఆ ప్రవాహం ఇంతై, అంతై, రాజుగారి సభను, వస్తువులను, భవనాన్ని మొత్తాన్ని ముంచివేసింది. ఒక పెద్ద మహా సముద్రం అక్కడ పుట్టుకొచ్చింది. ఆ సముద్రంలో రెండు పడవలు తేలియాడుతూ ఉన్నవి. ముందున్న పూల పడవలో ఇద్దరుమాత్రమే ఉన్నారు! ఎవరు వాళ్ళు! సుజాత, సోమయ్య! రెండో పడవలో కష్టపడి పనిచేసే ప్రజలందరూ సంతోషంతో తేలిపోతున్నారు.

—(చైనా జానపద కథ ఆధారం)

---

'అయితే నీకు ఐదువందలిచ్చినా ఇలాంటిదానికి ఒప్పుకోవన్నమాట! దీన్నిబట్టి నీ ఖరీదు ఐదు వందల కంటే కూడా ఎక్కువన్నమాట అలాంటప్పుడు ఐదు వందలు నీదగ్గరుండగా నాదగ్గరికొచ్చి పాతిక రూపాయిలు అప్పు అడుగుతున్నా వంటే నాకు నవ్వుగావుంది," అన్నాడు. దీంతో సీతయ్యకు చాలా సిగ్గేసింది!

నోట్లో నాలుక వుంది గనుక-మంచి మాటలు చెప్పడం నేర్చుకోమనీ, బలమైన రెండు చేతులున్నాయి గనుక-వాటితో పనిపాటలు చేసిపొట్టపోసుకోమనీ, ఈవూరు గాకపోతే మరో వూరు వెళ్లడానికి కాళ్లు వున్నాయి గనుక ఎలాంటి ఇబ్బంది లేకుండానే శ్రమించవచ్చుననీ రామయ్య సీతయ్యకు చెప్పాడు!

ఆతరువాత సీతయ్య ఆ ఊళ్లోనే కన్పించలేదు! ఏదో పొరుగూరు వెళ్ళి పనిపాటలుచేసుకుంటూ పొట్ట బోసుకుంటూ కాలం వెళ్లబుచ్చుకుంటున్నాడని తెలిసింది. ★

---


## పంచతంత్రం

**బొమ్మల కథల పుస్తకం**

మొదటి భాగం

(మిత్రభేదం, మిత్రలాభం)

కర్త: కీ॥ శే॥

విశ్వాత్ముల నరసింహమూర్తి

**వెల: రూ. 1-80**

ఆంధ్రగ్రంథమాల, మదరాసు-1.

---

